క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు 33కేవీ లైన్, 11కేవీ లైన్, ఎల్టీ లైన్ షిఫ్టింగ్ పనుల కారణంగా పట్టణంలోని తాతానగర్, శిల్పాహోటల్ వెనుక వైపు, ఎల్ఐసీ కార్యాలయం , పట్టణ పోలీస్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా కాలనీల ప్రజలు, వ్యాపార, వాణిజ్య నిర్వహకులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థులకు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 150మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలోని పద్మశాలీ సంఘం భవనం వద్ద మల్లారెడ్డి, నారాయణ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బింగి బాలరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

వలిగొండ : భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. బుధవారం మండలంలోని పులిగిల్ల గ్రామంలో నిర్వహించిన ఈ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దొడ్డి భిక్షపతి, వేముల నాగరాజు, వేముల అమరేందర్, వేముల దావీద్,ఆనంద్,నరసింహ, నరేష్, కుమార్, ప్రవీణ్, ప్రశాంత్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎస్ఐ, తదితరులు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ఎస్ఎస్‌పీఎల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఎస్ఐ జగన్, సంస్థ వ్యవస్థాపకుడు ఉప్పల నాగరాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు కొండ శ్రీకాంత్, విడం సాయికిశోర్, రాజు, మిరియల శ్రీహరి, నవీన్, అంజయ్య, వెంకటేశం, సాయి, హిమేందర్, బంగారు రాజు పాల్గొన్నారు.

భక్తశ్రద్ధలతో ధనుర్మాస పూజలు



పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం గోదాదేవి అమ్మవారికి అష్టోత్తర శతనామ పుష్పార్చన చేశారు. ఈ సందర్భంగా పల్లకీ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్, గంజి నరేష్, కె.నర్సింహాచారి, వనం అంజయ్య, కొంపల్లి సుదేష్, శీల నాగభూషణం, యాదగిరి, చారి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకులలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆలయ నిర్మాణ ధర్మకర్తలు, మాజీ జెడ్పీటీసీ దంపతులు కోట పుష్పలత మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెన్సేషనల్ అగ్రి కంపనీ ఎండీ సతీష్‌కుమార్, ఆలయ పూజారి చిలకమర్రి వంశీకృష్ణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలోని జలీల్‌పురలో గల ఖదీమ్ జామియా ఇస్లామియా అరేబియా పాఠశాల ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ ప్రధాన కార్యదర్శి కాజాం అహ్మద్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

● కోనోకార్పస్ చెట్లు తొలగించరూ..

అడ్డగూడూరు : పచ్చదనం కోసం రోడ్డుకు ఇరువైపులా పెంచుతున్న కోనోకార్పస్ చెట్లు ఆరోగ్యరీత్యా ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. పచ్చదనం కోసం మండలవ్యాప్తంగా ఉన్న రోడ్లకు ఇరువైపులా కొన్నేళ్ల క్రితం కోనోకార్పస్ మొక్కలు నాటారు. ప్రస్తుతం అవి ఏపుగా పెరిగి పచ్చదనం రూపుదిద్దుకున్నప్పటికీ ఈ చెట్లతో శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారినపడతారని, ప్రాణాంతకరమైనవిగా ప్రచారం జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్యావరణానికి హాని కలిగించే కోనోకార్పస్ చెట్లను తొలగించి ప్రజలకు, జంతువులకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. వాటిస్థానంలో పూలు, నీడ నిచ్చే మొక్కలు నాటాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



అడ్డగూడూరులో రోడ్డు వెంట ఏపుగా పెరిగిన కోనోకార్పస్ చెట్లు

● రామన్నపేటకు నూతన శోభ

రామన్నపేట: సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో రామన్నపేట మండల కేంద్రంలో నూతన శోభ సంతరించుకుంది. పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ. 8.50కోట్లతో చిట్యాల-భువనగిరిరోడ్డు, సుభాష్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా డివైడర్లు నిర్మించి, వాటి మధ్య అందమైన బటర్‌ఫ్లై లైట్లు ఏర్పాటు చేశారు. సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఇటీవల ప్రారంభించారు. విద్యుత్ దీపాల వెలుగులో మండల కేంద్రం రాత్రి కూడా పగలను తలపిస్తోంది.





విద్యుత్ దీపాల వెలుగుల్లో భువనగిరి- చిట్యాల రోడ్డు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

జిల్లావ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కేకులు కట్ చేసి సందడి చేశారు. భక్తులు దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



రామన్నపేట : చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు



గుండాల : అనంతారం చర్చిలో..



భూదాన్‌పోచంపల్లి : సాయిబృందావనంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఆత్మకూరు(ఎం): కేక్ కట్ చేస్తున్న స్నేహితులు



మోత్కూరు : ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



యాదగిరిగుట్టలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



సంస్థాన్ నారాయణపురం: శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



అడ్డగూడూరు : కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

డ్రంకన్ డ్రైవ్‌లో 27 కేసులు నమోదు

చౌటుప్పల్ : న్యూఇయర్ వేడుకల సందర్భంగా పట్టణంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు జాతీయ రహదారిపై ట్రాఫిక్ సీఐ విజయ్‌మోహన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 27మందిపై కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో ఎస్ఐలు ఆంజనేయులు, యాదయ్య, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

9 మందికి జరిమానా

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులు మంగళవారం రాత్రి వాహనాల తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 9 మందికి జరిమానా విధించినట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

అడ్డగూడూరు : మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే మందుల సామేలు, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లో వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొప్పు నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు పూజారి నర్సయ్య గౌడ్, ఇటికాల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ రిటైర్డ్ ఉద్యోగులకు ప్రత్యేక దర్శనం కల్పించాలి



సమావేశంలో పాల్గొన్న పెన్షనర్ల సంఘం నాయకులు

యాదగిరిగుట్ట : యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు, సిబ్బందికి ప్రత్యేక దర్శనం కల్పించాలని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు వి.నరసింహరావు కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. యాదగిరి దేవస్థానంలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన వారు స్వామి దర్శనానికి వెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. దర్శనానికి వెళ్లేందుకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్వామివారి విమాన గోపురానికి సంఘం తరఫున విరాళం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో కార్యదర్శి కె.యాదగిరి, ఉపాధ్యక్షులు కె.బాలనర్సయ్య, జి.హనుమంతారావు, కె.నరసింహచార్యులు ఉన్నారు.

పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



భువనగిరి : నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయాన్ని పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్, చందుపట్ల వెంకటేశ్వరరావు, వైజయంతి, ఉమాశంకర్‌రావు, జనగాం నర్సింహాచారి, ఉడుత భాస్కర్, కోటేష్, శ్రీను, కృష్ణచారి, రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయాన్ని పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలో పీఎం నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమార స్వామి, పట్టణ అధ్యక్షుడు గంగేష్, కె.కృష్ణ, బందెల సుభాష్, బోగ శ్రీనివాస్, పూల హనుమంతు, రాజు, అర్చన, అంకం రాజు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : రైతులకు పీఎం కిసాన్ నిధి యోజన కింద కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి సాయాన్ని రూ.10వేలకు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల, పట్టణ శాఖ అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, డబ్బీకార్ సాహేశ్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల ప్రధానకార్యదర్శి బైరు వెంకటేశ్‌గౌడ్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పల్లెకాడి బస్వయ్య, జి. ప్రభాకర్, ఎర్ర లక్ష్మణ్, శ్రీకాంత్, సిద్దు, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : పీఎం కిసాన్ నిధి కింద రైతులకు కేంద్ర ప్రభుత్వ అందిస్తున్న పెట్టుబడి సాయాన్ని పెంచడం హర్షణీయమని బీజేపీ అధ్యక్షుడు పోచం సోమయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి, చేకూరి మల్లేషం, నల్ల మాసిరెడ్డి, కొణతం వెంకటరెడ్డి, కందుకూరు ప్రకాష్, తీగల శ్రీధర్‌రెడ్డి, జినుకల దశరథ, కందుకూరి ప్రకాష్, నిలిగొండ మత్స్యగిరి, వనం అంజయ్య పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ నాయకులు



ఆలేరురూరల్ : నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

పెంచిన కూలి రేట్ల జీఓ విడుదల చేయాలి

భువనగిరి : సివిల్ సప్లయ్‌లో పనిచేస్తున్న హమాలీల కూలి రేట్లు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. హమాలీలకు పెంచిన కూలి రేట్ల జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని గోదాం వద్ద బుధవారం హమాలీలు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు ప్రభుత్వం జారీ చేసిన జీఓ ప్రకారం పెంచిన కూలి రేట్లు 2024 జనవరి నుంచి చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన కూలి రేట్లకు సంబంధించిన జీఓను విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు బస్వయ్య, జగన్, స్వామి, సత్యనారాయణ, గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య, పరుశురాములు, రాజు, నర్సింహ, శాంతమ్మ, అంజమ్మ, శారధ, శోభ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : సివిల్ సప్లయ్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పెంచిన కూలి రేట్ల జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలోని గోదాం వద్ద బుధవారం హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. సమ్మెలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, కార్మికులు శంకరయ్య, సైదులు, నరేష్, ఈశ్వర్, లింగస్వామి, మల్లయ్య, శ్రీకాంత్, పి.లింగస్వామి, నర్సింహ, వెంకటయ్య, యాదయ్య, స్వామి, బాబు, శంకరయ్య, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : సివిల్ సప్లయ్ గోదాం ఎదుట సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులు

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

ఆలేరురూరల్ : హమాలీల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదాం ఎదుట బుధవారం హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. హమాలీ కార్మికులకు, స్వీపర్లకు రూ.10లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్, కొరుటూరి శ్రీనివాస్, పల్లె వెంకటయ్య, చంద్రయ్య, ఒగ్గు వెంకటేష్, చంద్రయ్య, బీరయ్య, రవి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : గోదాం ఎదుట సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులు

వైభవంగా అయ్యప్పస్వామి మహా పడి పూజ



భువనగిరి : అభిషేకాలు నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారులు



చౌటుప్పల్‌లో..

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో పడిపూజను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం, కోశాధికారి శ్యాంసుదర్ ఘటాని, ఆర్గనైజింగ్ సెక్రటరీ చీకటిమల్ల రాములు, ఉపాధ్యక్షుడు బుచ్చిరెడ్డి, జాయింట్ కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, చింత రవి, పోలా శ్రీనివాస్, బచ్చు నరేందర్, మధుసూదన్, శ్రీకాంత్, రామారావు, రాజేంద్రప్రసాద్, జంగారెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

శ్రీరామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో..

పట్టణంలోని ఆజాద్‌రోడ్డులో గల శ్రీరామ భక్త భజన మండలి, గురుస్వామి ఉపేందర్ ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి రాక్షస సంహర సన్నివేశాలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, నాయకులు కోల్లోజు సతీష్, అశోక్, దోంత లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, వెంకటేష్,భాస్కర్, గోపాల్ భక్తులు పాల్గొన్నారు.

సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం మహా పడిపూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గుండెబోయిన వెంకటేష్-లావణ్య, నిమ్మల నర్సింహ-అండాలు దంపతులు, గురుస్వామి బొబ్బిళ్ల మురళి ఆధ్వర్యంలో పడిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి భాస్కర్, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, అంతటి రాము, సుక్క సుదర్శన్, ఎలుగుబెల్లి అనిల్‌కుమార్, పెద్దగోని రమేష్, కుంటల శశికాంత్, బోరెం రాజశేఖర్ రెడ్డి, అంజయ్య, దయాకర్‌రెడ్డి, యాదయ్య, కృష్ణ, అశోక్, పాండు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కుట్ర పూరితంగానే ఆర్మీ కాలేజీ తరలింపు

బీబీనగర్: మండల పరిధిలో గల మహిళా ఆర్మీ గురుకుల కళాశాలను కుట్ర పూరితంగానే మేడ్చల్ జిల్లాకు తరలించారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ఆరోపించారు. బుధవారం ఆ పార్టీ నాయకులతో కలిసి కళాశాల పాత భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత భవనం లీజ్ అగ్రిమెంట్ మూడేళ్ల క్రితమే పూర్తి కాగా ఇక్కడే మరో భవనంలో కళాశాల నిర్వహించేందుకు ఏర్పాట్లు జరిగినా అది కాకుండా ఘట్‌కేసర్‌కు తరలించడం ప్రజా ప్రతినిధుల వైఫల్యమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడి శ్రీనివాస్, సతీష్, శ్రవణ్, శ్రీకాంత్, బాబా పాల్గొన్నారు.

మత్స్యగిరిలో భక్తుల రద్దీ

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. బుధవారం నూతన సంవత్సర ప్రారంభంతో పాటు సెలవు రోజు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు, ఆలయ కమిటీ చైర్మన్ నరేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించారు. భక్తులు అధికంగా రావడంతో వాహనాలను ఘాట్ రోడ్డు వెంట నిలిపివేశారు.

బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

చౌటుప్పల్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య డిమాండ్ చేశారు. బీసీల డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3న ఇందిరాపార్క్‌లో చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను బుధవారం పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి శ్రీనివాస్, బాలరాజు, శ్రీనివాస్, లింగస్వామి, వినోద్, రాములు, మహేందర్, రమేష్, బాలరాజు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముక్కెర్ల అంజయ్య (65) మృతి చెందాడు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి బుధవారం అంజయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలుగు శోభసోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, రైతు బంధు కోఆర్డినేటర్ ఎలుగు సత్తయ్య, గుండు యాదయ్య, దేవసరి రాములు, పనస రాములు, మాజీ కోఆప్షన్ మెంబర్ అష్రఫ్ జానీ, మాజీ వార్డు మెంబర్లు గనగాని యాదగిరి, ఎలుగు గంగమల్లు, ఉదయ్‌కుమార్, అంజిరెడ్డి, మచ్చగిరి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన బర్ల నికిషా, సాత్విక్‌లను బుధవారం పలువురు పరామర్శించారు. నికిషా, సాత్విక్‌ల తండ్రి బాలనర్సు చిన్ననాటి మిత్రులు సమకూర్చిన రూ.50వేలను వారి పేరుపై ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను బుధవారం అందజేశారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డిలు రూ. 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్రె వెంకటేశం పలువురు బాల్య మిత్రులు ఉన్నారు.

ఎంపీకి ఆహ్వాన పత్రిక అందజేత



ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న పాండురంగ భజన మండలి సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 4,5,6తేదీల్లో నిర్వహించనున్న పట్టణ కేంద్రంలోని శ్రీ పాండురంగ భజన మండలి స్వర్ణోత్సవాలకు రావాలని కోరుతూ భజన మండలి సభ్యులు బుధవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు చక్రాల నర్సింహ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్‌రెడ్డి, భోగ స్వామి, పుప్పాల నాగేశ్వర్ పాల్గొన్నారు.

బస్సుల్లేక ప్రయాణికుల తిప్పలు



ప్రయాణికులతో కిటకిటలాడుతున్న బస్టాండ్



ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు

భువనగిరి/భువనగిరిటౌన్ : భువనగిరి బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో బుధవారం రాత్రి ప్రయాణికులు నానా ఇబ్బందులు పడ్డారు. జిల్లాలో ఉన్న యాదగిరి లక్ష్మీనరసింహ, స్వర్ణగిరి ఆలయాలను దర్శించుకుని భువనగిరి బస్టాండ్‌లో దిగిన ప్రయాణికులు బస్సుల కోసం బస్టాండ్‌లో గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రి 9 దాటితే భువనగిరి బస్టాండ్‌కు ఒక్క బస్సు కూడా బస్టాండ్‌కు రావడం లేదని నిత్యం ఇదే పరిస్థితి ఉంటుందని గత్యంతరం లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం సమీక్షలు నిర్వహించినప్పటికీ ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.